తిరుమలనాథస్వామి ఉత్సవాల పోస్టర్ విడుదల

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, మార్చి 9: మండలంలోని మాదారం, యారోనిపల్లి మధ్యలో వెలసిన ర్యాకమ కొండ తిరుమలనాథ స్వామి ఉత్సవాలు ఈనెల 10నుంచి 17వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆదివారం మండలంలోని పెద్దదర్‌పల్లిలో ఓ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆలయ మండపం, మాదారం గ్రామం నుంచి ఆలయం వరకు సీసీరోడ్డు, భక్తులకు తాగునీరు ఇబ్బంది లేకుండా బోర్లు వేయించినట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా కమిటీ సిబ్బంది చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, నాయకులు శ్రీనివాసులు, డబ్బరాములు, మెకానిక్ శివ, సుదర్శన్, బాలకిష్టయ్య, రాములింగం తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

మక్తల్, మార్చి 9: దేశవ్యాప్తంగా మహిళలకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం మక్తల్‌లో జరిగిన శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడారు. దేశంలో రోజు రోజుకు స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళామణులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. దేశంలో ఆడపిల్లను భారతమాతగా, భూమి, భూమాతగా, దేవతలను దుర్గామాతగా స్త్రీలను పొగడ్తలతో ముంచెత్తడమే తప్పా వారి హక్కుల కోసం పాలకులు కృషి చేయడం లేదన్నారు. ఇటీవలి కాలంలో మణిపూర్‌లో బాలికలను నగ్నంగా ఊరేగించి ఘటన తోపాటు బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో దోషులను శిక్షించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గతంలో న్యూయార్క్‌లో జరిగిన టువంటి పోరాట స్ఫూర్తితో వచ్చిన మార్చి 8వ తేదీని పోరాట దినంగా పరిగణించి మహిళలంతా ఐక్యంగా తమ హక్కుల కోసం ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు, ఆశ వర్కర్, సీనియర్ నాయకురాలు అమీనా బేగం, సుజాత, పార్వతమ్మ, వెంకటలక్ష్మి, వెంకటమ్మ, గోవిందమ్మ, యశోద, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న మండల సర్పంచులు

జడ్చర్ల, మార్చి 9: జడ్చర్ల మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సింహులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడికి భార్య సుమతి, ఇద్దరు సంతానం ఉన్నారు. మాజీ సర్పంచ్ కుటుంబాన్ని ఆదుకోవాలని జడ్చర్ల మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచులు రూ.85వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం గ్రామానికి వెళ్లి నర్సింహులు భార్య సుమతికి అందజేశారు. కారయక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, తిరుపతమ్మ, శ్యామల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
Date: 09-03-2025
It is hereby noticed to the general public that G.Kamala W/o S.V.Raju, resident of Christianpally, Mahabubnagar town & district had purchased an open plot in Sy.No.105/RU, through registered sale deed no.2570/2004, bounded as East: 20 feet road, West: 10 feet road, North: House of Laxmamma H.No. 9-99, South: House of Satyamma H.No. 9-103, situated at Christianpally, Mahabubnagar municipality, after her demise, her husband S.V.Raju @ K.Yellaiah S/o L.Lachaiah and other family members relinquished the said property in favour of K.Anil Kumar, who is son of K.Yellaiah, through registered relinquishment deed No. 2367/2013. The name of S.V.Raju @ K.Yellaiah are one and the same person and called by: both names. If the above said named person names are found incorrect to anybody or got any objections, rights or claims, they shall approach the undersigned within (7) days. If no such claims are received, deeming that there are no objections, rights or claims and that any further subsequent claims / rights will not be enter-
T. CHANDRA SHEKAR, Advocate & Notary, H.No. 4-11-25, Ramnagar, I- Town, Police Station, Mahabubnagar Cell: 9396321776

PUBLIC NOTICE
Date: 09-03-2025
It is hereby noticed to the general public that Sirigiri Linga Raju S/o S.Yellappa, resident of H.No.2-47, Koya nagar, Doddalonipally, Mahabubnagar town & district has lost his original Agreement Of Sale CUM GPA document no.2346/2009 (link document) of his property i.e., part of plot No.3, in Sy. No.148/B, extent 250.00 Sq. yards, bounded as East: remaining part of plot No.3, West: H.No.5-118 of M.Venkataiah, over plot no.4, North: Land of Satya Narayana, South: 30 feet road, situated at Koyanagar, Doddalonipally, Mahabubnagar municipality, which he purchased through registered sale deed No.1121/2016 from its previous owner, while he was traveling from Doddalonipally to Yenugonda on 25.02.2025 on his motor cycle on the way in the limits of Yenugonda, he found missing his original registered link document. If the above said document is found in the possession of anybody or got any objections, rights or claims, they shall approach the undersigned within (7) days. If no such claims are received, deeming that there are no objections, rights or claims over the said property and the said deed is really lost and that any further subsequent claims / rights will not be entertained.
T. CHANDRA SHEKAR, Advocate & Notary, H.No. 4-11-25, Ramnagar, I- Town, Police Station, Mahabubnagar Cell: 9396321776

సమయం.. సద్వినియోగం

● ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో గోడ గడియారాలు
● తరగతికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసిన అధికారులు

గోడ గడియారం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 9: ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో గోడ గడియారాలను జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు వీటిని కొనుగోలు చేసినట్లు డీఐఈవో కార్యాలయ అధికారులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల నేపథ్యంలో ప్రతి రోజూ విద్యార్థులు మూడుగంటలపాటు పరీక్షలు రాయాల్సి ఉండటం.. కేంద్రాల్లో సమయం చూసుకునేందుకు ఎటువంటి అవకాశాలు కానీ వెసులుబాటు కానీ లేకపోవడంతో విద్యార్థుల్లో ఒత్తిడి పెరిగి పరీక్షను సకాలంలో పూర్తి చేస్తామా.? లేదా.? అనే భయాం దోళకు గురయ్యే పరిస్థితులను ఇటీవల 'నమస్తే తెలంగాణ దినపత్రిక' అధికారుల దృష్టికి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే ఒక్కో గడియారానికి రూ.వంద కేటాయించనున్నట్లు బోర్డు కార్యదర్శి రాష్ట్ర వ్యాప్తంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలోని 36 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కేటాయించిన తరగతుల్లో గోడ గడియారాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మహబూబ్‌నగర్ బాలికల జూనియర్ కళాశాలలో 18, బాయ్స్ జూనియర్ కళాశాలలో 11, టిఎమ్ఎస్ బాయ్స్-బిలో 12 ఇలా ఆయా కేంద్రాల్లో కేటాయించిన గదులకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేయిస్తున్నారు. మార్కెట్‌లో గోడగడియారాలు కొనుగోలు చేయాలంటే కనీసం రూ.150-400ల వరకు వెచ్చించాల్సి వస్తోందని ఆయా కళాశాలల అంటున్నాయి. కొందరు నిర్వాహకులు ఆయా కేంద్రాల్లో ఉన్న గడియారాలను ఏర్పాటు చేయగా.. కొన్ని చోట్ల బల్క్‌గా కొనుగోలు చేసి ఏర్పాటు చేయిస్తున్నారు. ఏది ఏమైనా విద్యార్థులు సమయం సద్వినియోగం చేసుకునేందుకు గోడగడియారాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు స్వాగతిస్తున్నారు.

శుభకార్యానికి వెళ్తుండగా ప్రమాదం

● పురోహితుడు దుర్మరణం

బాలానగర్ (రాజాపూల్), మార్చి 9: శుభకార్యం జరిపించేందుకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ పురోహితుడు దుర్మరణం పాలైన విషాద ఘటన ఆదివారం రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై శివానందం కథనం ప్రకారం.. బాదేపల్లికి చెందిన సత్యనారాయణ (71) ఆదివారం ఉదయం రాజాపూల్ మండలం ముదిగెడ్డిపల్లిలో ఓ శుభకార్యం జరిపించేందుకు స్కూటీపై బయలుదేరాడు. ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ముదిగెడ్డిపల్లిలోకి వెళ్లేందుకు రోడ్డు మలుపు తిరుగుతుండగా మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న మోటరు సైకిల్ పురోహితుడి స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను పోలీసులు, స్థానికులు 108 వాహనంలో మహబూబ్‌నగర్ దవాఖానాకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న శ్రీదేవికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి తమ్ముడి కుమారుడు ఆదిత్య ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు.

వలస కూలీ మృతి

మిడ్జిల్, మార్చి 9: బతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి ప్రమాదవశాత్తు వలస కూలీ మృతిచెందిన ఘటన మిడ్జిల్ మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మిడ్జిల్ గ్రామానికి చెందిన బరిగల లింగం ఆరు నెలల కిందట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లాలో గృహ నిర్మాణ పనులకు వెళ్లాడు. ఆదివారం కూలీ పనులు చేస్తుండగా కంకర మిషన్‌లో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

మరికల్, మార్చి 9: మండలంలోని భవాని దాబా వద్ద శనివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా.. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. వాహనదారులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై రాము కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

నవాబ్‌పేట, మార్చి 9: మండలంలోని చాకలిపల్లి శివారులోని వ్యవసాయ పొలాల నుంచి అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా శనివారం రాత్రి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. చాకలిపల్లి శివారు నుంచి ఫిల్టర్ ద్వారా తయారు చేసిన ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా..కొండాపూల్ వద్ద పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ట్రాక్టర్ యజమాని గోన్యానాయక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మహ్మదాబాద్, మార్చి 9: మహ్మదాబాద్ జీపీలో పనిచేస్తున్న ఎంపీడబ్ల్యూ వర్కర్ వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ కోరారు. జనవరి 3వ తేదీన విధులు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ పైనుంచి కింద పడడంతో కాలు విరిగింది. రెండు నెలలుగా ఎస్వీస్ దవాఖానలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో ఉండి విశ్రాంతి తీసుకుంటున్నాడు. వెంకటయ్యను ఆదివారం పరామర్శించారు. వైద్యఖర్చుల నిమిత్త అప్పులపాలయ్యాడని, ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీపీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ టీచర్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి

మూసాపేట(అడ్డాకుల), మార్చి 9: తెలంగాణ వ్యాప్తంగా స్పెషల్ టీచర్లగా పనిచేస్తున్న వారికి వెంటనే ఇంక్రిమెంట్ ఇవ్వాలని తెలుగూడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో రూ.398ల వేతం నుంచి ఎన్నో సంవత్సరాలు వేలాది మంది స్పెషల్ టీచర్లుగా పనిచేస్తున్నారని, వారికి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్ల సర్వీస్ కాలానికి సోషల్ ప్రాతిపదికన ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేయాలని కోరారు.

హైదరాబాద్‌కు తరలిన పద్మశాలీలు

ధన్వాడ, మార్చి 9: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహించిన పద్మశాలీ మహాసభకు ఆదివారం మండలం నుంచి పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు ఉదయభాను ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత రుణాలు మాఫీచేయాలని, చేనేత కార్మికులకు నెలకు రూ. 5వేల పింఛన్లు ఇవ్వాలని, కార్మికులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, సురేందర్, బాలయ్య, జయప్రకాశ్, రంగయ్య, నారాయణ, శేఖర్, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో నినాదాలు చేస్తున్న పద్మశాలీలు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నవాబ్‌పేట, మార్చి 9: మండలంలోని దేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీడీవో జయరాంనాయక్ ఆదివారం ప్రారంభించారు. దేపల్లి గ్రామాన్ని ప్రభుత్వం మోడల్ గ్రామంగా ఎంపిక చేసిన నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామానికి వెళ్లి అక్కడ లబ్ధిదారుల ఇండ్ల వద్ద మార్కవుట్ వేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులంతా త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. పనులు ప్రారంభించిన వారికి ఈనెల 15వ తేదీలోగా మొదటి బిల్లు చెల్లిస్తామని తెలిపారు. అనంతరం నవాబ్‌పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హరలింగం, ఫతేపూర్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు వాసుయాదవ్, రాంచంద్రయ్య, వెంకటేశ్, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేపల్లిలో పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జయరామ్‌నాయక్

మహిళలను శ్రమ దోపిడీకి గురిచేస్తున్న ప్రభుత్వాలు

నారాయణపేట టౌన్, మార్చి 9: అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, మెప్మా తదితర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న మహిళలను ప్రభుత్వాలే శ్రమ దోపిడికి గురి చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి అన్నారు. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. మహిళా సాధికారత, సమానత్వం గురించి గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ముందుగా శ్రామిక మహిళలకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలన్నారు. మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, మహిళలపై జరుగుతున్న హింస, దాడులను ఆపాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా నాయకురాలు కళావతి, కార్మిక సంఘం జిల్లా నాయకురాలు యాదమ్మ, రాధ, మమత, పార్వతి, చంద్రకళ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న మహిళలు

ఆయుర్వేద మందు పంపిణీ

దేవరకద్ర, మార్చి 9: మండలంలోని గోపనుపల్లి

చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న దృశ్యం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సేవాభారతి, కోట్ల భగవంతరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు ఆయుర్వేద చుక్కల మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల భగవంతరెడ్డి సేవా సమితి చైర్మన్ కోట్ల రాందేవ్‌రెడ్డి మాట్లాడుతూ పుష్యమి నక్షత్రం సందర్భంగా గ్రామంలోని 0-15 వయస్సుగల చిన్నారులకు ఆయుర్వేద చుక్కల మందులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వల్లభ్ రెడ్డి, కుమ్మరి బుచ్చన్న, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

వైస్‌గవర్నర్‌కు సన్మానం



శశికాంత్‌ను సన్మానిస్తున్న పాలమూరు లయన్స్ క్లబ్ సభ్యులు

మహబూబ్‌నగర్, మార్చి 9: లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఏ రెండో వైస్ గవర్నర్‌గా డాక్టర్ కె.శశికాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఏ వార్షిక సమావేశంలో గవర్నర్‌గా డాక్టర్ మహేందర్‌రెడ్డి ప్రథమ వైస్ గవర్నర్‌గా సురేశ్ జగ్నాని, రెండో గవర్నర్‌గా మహబూబ్‌నగర్‌కు చెందిన కె.శశికాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలమూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ శశికాంత్, డాక్టర్ సబిత దంపతులను శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నటరాజ్, లయన్ రమణయ్య, లయన్ తిరుపతి రెడ్డి లయన్ శ్రీహరి, లయన్ అశ్విన్‌చంద్ర శేఖర్, లయన్ బాబుల్‌రెడ్డి, లయన్ గాజుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరిశీలన

మరికల్, మార్చి 9: బడి మానిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటసాయి ఓపెన్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెగ్యులర్ పదోతరగతితో సమానంగా ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌కు విలువ ఉంటుందన్నారు. చదువుపై ఆసక్తి ఉన్న వారు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకటసాయి ఓపెన్ స్కూల్ కరస్పాండెంట్ చెన్నారెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

14గొర్రెలు చోరీ

మాగనూరు, మార్చి 9: 14 గొర్రెలు అపహరణకు గురైన సంఘటన మండల శివారులో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. వివరాలిలా.. మండలానికి చెందిన కొల్పూర్ రాము తను వ్యాపార నిమిత్తం తన పంట పొలంలో ఓ షెడ్డు వేసుకుని గొర్ల పెంపకాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తన పొలంలో ఉన్న షెడ్డు బ్యాక్ సైడ్ కంచెను తొలగించి దాదాపు 14 గొర్రెలను అపహరించుకెళ్లారన్నారు. ఈ విషయంపై ఎస్సై అశోక్ బాబుకు సమాచారమందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించి వెళ్లాడని తెలిపాడు. సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడక్కడ సీసీ కెమెరాలు పరిశీలిస్తామని చెప్పినట్లు రైతు రాము తెలిపాడు. అయితే మండలంలో దాదాపు 15కుపైనే సీసీ కేంద్రాలు ఉన్న అందులో నాలుగు మాత్రమే పనిచేయడంతో మెయిన్ రహదారిలో ఎక్కడ కూడా సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదన్నారు. సీసీ కెమెరాలు ఉంటే ఆచూకీ కనిపెట్టే దొంగతనాలను అరికట్టవచ్చని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని కోరుతున్నారు.

సమయపాలన పాటించాలి

మక్తల్, మార్చి 9: ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని మక్తల్ ఎంఈవో అనిల్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలలో ఒంటిపూట బడి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి ఉపాధ్యాయుడు నిర్దేశించిన సమయానికంటే పది నిమిషాలు ముందుగా పాఠశాలలో ఉండేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేవిధంగా తయారు చేయాలని ఆదేశించారు.

అ'పూర్వ' కలయిక

● ఉత్సాహంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
● 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వైనం

దేవరకద్ర: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

దేవరకద్ర, మార్చి 9: ఎక్కడో పూట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ ఒడిలో కలిసిన పూర్వ మిత్రులు 40సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆత్మీయ సమేళన కార్యక్రమాని ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-1985 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో కలుసుకొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు, పూర్వవిద్యార్థులు కొంత మంది మృతి చెందడంతో వారికి ఆత్మకు శాంతి కలుగాలని నివాళులర్పించారు. 40సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు ఒకరి నొకరు ఆత్మీయంగా పలకరించుకొని, అనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్‌ఘని, వెంకటయ్య, బుచ్చిరెడ్డి, కేబీ నర్సింహులు, మాధవరెడ్డిని పూర్వ విద్యార్థులు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు పలువురు మాట్లాడుతూ.. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెన్నయ్య, వీరేశ్, వెంకటేశ్, చంద్రశేఖర్ రెడ్డి మధుగౌడ్, సుధాకర్ రెడ్డి, నందు, బాలస్వామి, ప్రభాకర్, శ్రీను, బాల స్వామి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట లో..

నారాయణపేట, మార్చి 9: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్ పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలోనే నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దత్తూ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వేముల జెడ్పీహెచ్ఎస్‌లో..

మూసాపేట, మార్చి 9: మండలంలోని వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. అనంతరం సామూహిక భోజనాలు చేసి ఆనందంగా గడిపారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, మార్చి 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2006-07 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్